క్లుప్తంగా

కేటీఆర్ రోడ్డు షోను విజయవంతం చేయాలి

నడిగూడెం : కోదాడ పట్టణంలో బుధవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ నిర్వహించనున్న రోడ్డు షోను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, ఎంపీపీ యాతాకుల జ్యోతి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నడిగూడెం మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి అభినందన

నడిగూడెం : మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న షేక్.నజ్మీన్ ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి పొందింది. ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని బీఆర్‌ఎస్ పార్టీ నడిగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బడేటి చంద్రయ్య, బోనగిరి ఉపేందర్, ఎండి.జలీల్, దున్నా సుధాకర్, ఎండి.రఫీ, బొల్లం శ్రీను, ఎంవి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరులో ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం

చిలుకూరు : చిలుకూరులో నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని మంగళవారం ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు మల్లం వెంకటేశ్వర్లు సహచర విలేకరులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బెల్లంకొండ రమణనాగయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, సొసైటీ చైర్మన్ అలసకాని జనార్దన్, డీఎల్‌డీఏ డైరెక్టర్ కస్తూరి నర్సయ్య, మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీనాయక్, యడవెల్లి పుల్లారావు, గుండు వీరబాబు, కొల్లు సత్యనారాయణ, కొడారు శ్రీను, మాజీ సీనియర్ జర్నలిస్టులు కస్తూరి రాములు, కొల్లు నాగేశ్వరరావు, మండవ వీరబాబు, విలేకరులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లకు ప్రజలు బుద్ధి చెప్పాలి

కోదాడరూరల్ : కమ్యూనిస్టులతో ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని కోదాడ సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గుడిబండ, కాపుగల్లు, రెడ్లకుంట, నల్లబంగూడెం, చిమిర్యాలలో పర్యటించి మాట్లాడారు. ఎన్నికల్లో కోట్ల రూపాయాల ఖర్చు చేసి గెలవాలని చూస్తున్న బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఎం అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బెల్లంకొండ సత్యనారాయణ, ముత్యాలు, బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

మట్టపల్లిలో నృసింహుడి నిత్య కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి: మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మీచెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు మంగళవారం విశేషంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేకార్చనలు, మూలవిరాట్ మూర్తికి, పంచామృతాభిషేకం, ఎదుర్కోళ్ల మహోత్సవం చేపట్టారు. అనంతరం స్వామిఅమ్మవార్లను నూతన పట్టువస్త్రాలు అలంకరించి కల్యాణ ఘట్టాన్ని పూర్తి చేశారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని క్షేత్రంలో గల శ్రీపార్వతీ రామలింగేశ్వరస్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ మహారుద్రాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్, అర్చకులు, శ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యులు, దుర్గాప్రసాద్ శర్మ, లక్ష్మీనరసింహమూర్తి, ఫణిభూషణ మంగాచార్యులు, ఆంజనేయాచార్యులు, సీతారామాచార్యులు, రాజేష్ పాల్గొన్నారు.

ఎన్నికలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



ఓటు వేస్తున్న విద్యార్థిని

మిర్యాలగూడ అర్బన్ : ఎన్నికలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్పీఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ నిషత్ తబుస్సుమ్ అన్నారు. మంగళవారం ఎన్నికల విధానంపై విద్యార్థులకు మాక్ ఎన్నికలను నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అయ్యన్న, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తెలంగాణలో కారు పని అయిపోయింది

- హుజూర్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్ : తెలంగాణ రాష్ట్రంలో కారు పని అయిపోయిందని,దానిని బాగు చేసే మెకానిక్ కూడా ఎవరూ లేరని కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ క్రైస్తవ పాస్టర్ల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ పాలసీ ప్రజాసేవ అయితే, బీఆర్‌ఎస్ నాయకుల పాలసీ ప్రజా దోపిడీ అని విమర్శించారు. బీఆర్‌ఎస్ అవినీతిని అరికట్టేందుకు చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు డేవిడ్ రాజు, పాల్, ఉదయ బాబు, సుధాకర్, భిక్షం, సాల్మన్, ఆంధ్రయ్య, ఉద్యానాయక్, పార్టీ నాయకులు రేణుక, సుశీల యరగాని నాగన్న, మల్లికార్జున్, అల్లం ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

హుజూర్‌నగర్ : బీఆర్‌ఎస్ పార్టీ మహిళా విభాగం మేళ్లచెరువు మండల అధ్యక్షురాలు షేక్ మున్నీ, విశ్వబ్రాహ్మణ సంఘం, బీఆర్‌ఎస్ నాయకులు తునికిపాటి శ్రీనివాసచారి, ఆనందచారి, పాండుచారి, చల్లా నాగాచారి, టి.వినోదాచారి, అన్నపూర్ణ, రామకృష్ణాచారి, బ్రహ్మాచారి తదితరులు మంగళవారం హుజూర్‌నగర్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో శాగంరెడ్డి గోవిందరెడ్డి, బోగాల కొండారెడ్డి, కె.సురేష్ చౌదరి, జె.గురుస్వామి, వి.నాగిరెడ్డి, జనిగ సర్వయ్య, బి.రాముడు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎంపీ పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం లింగగిరి మాజీ సర్పంచ్ రాణెమ్మ బాబూరావు, దొండపాడుకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కలగొట్ల రామిరెడ్డి ఎంపీ ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరాల కొండారెడ్డి, బాలిరెడ్డి, శ్రావణి, కార్తీక్, అరుణ్‌కుమార్, యరగాని నాగన్న, గోపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన వారందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు అందజేస్తామని హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో ఐఎన్‌టీయూసీ అనుబంధ హమాలీలు, పార్‌బాయిల్డ్ రైస్ మిల్లు డ్రైవర్స్, సివిల్ సప్లై గోదాం హమాలీలను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సీఐటీయూ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు ఆకం కోటేశ్వరరావు ఐఎన్టీయూసీలో చేరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు యరగాని నాగన్న, మల్లికార్జునరావు, గెల్లి రవి, డీవీ, అరుణ్‌కుమార్, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, గురవయ్య, రాము, రామరాజు, ముక్కంటి, తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : మేళ్లచెరువు నుంచి పార్టీలో చేరిన వారితో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



పాస్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



గోదాం వద్ద హమాలీలతో మాట్లాడుతున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఉత్తమ్‌ను గెలిపిస్తే సీఎం అభ్యర్థి అవుతారు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ముఖ్యమంత్రి అభ్యర్థి కావచ్చు అనడంలో ఎటువంటి సందేహం లేదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ్ గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గవ్యాప్తంగా నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు తీవ్రంగా కృషి చేశారని ఆయన చెప్పారు. అధికారంలో ఉన్నా లేకున్నా రాజకీయాలకు అతీతంగా, నిబద్ధత, నీతి నిజాయితీతో అన్ని పార్టీలను సమదృష్టితో చూసే ఉత్తమ్ వ్యక్తిత్వం ఆయన గెలుపునకు సహకరిస్తుందని ఆయన చెప్పారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్, పాలకూరి బాబు, దేవరం మల్లీశ్వరి, ఉస్తెల నారాయణరెడ్డి, ధనుంజయనాయుడు, పోకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రశేఖర్

కాంగ్రెస్ 'గ్యారంటీ'లను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మునగాల : కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నలమాద పద్మావతి గెలుపు కోసం మునగాల మండలంలోని విజయరాఘవపురంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలపై గ్రామ శాఖ కార్యకర్తలు, నాయకులకు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్రకోఆర్డినేటర్ కేఎల్‌ఎన్.ప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వారికి సూచించారు. కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతిఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలపాటి ప్రవీణ్, సుంకరి పిచ్చయ్య, పాలపాటి రాజేష్, గుండు సతీష్, బత్తిని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పథకాలపై అవగాహన కల్పిస్తున్న పీసీసీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ కేఎల్ఎన్ ప్రసాద్

బీఆర్‌ఎస్‌తోనే సబ్బండ వర్గాల అభివృద్ధి



కోదాడ : వడ్డెర ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్

- బీఆర్‌ఎస్ అభ్యర్థి మల్లయ్యయాదవ్

కోదాడ : బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే సబ్బండ వర్గాల అభివృద్ధి జరుగుతుందని కోదాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ కోరారు. మంగళవారం కోదాడలో జరిగిన వడ్డెర కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గడిచిన ఐదు సంవత్సరాలుగా కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి తనకు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపుతానన్నారు. కాంగ్రెస్ నాయకులు చెపుతున్న మాయమాటలను నమ్మి మోసపోవద్దని కోరారు. కోదాడ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నదే తన ఆశయమని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించి, కేసీఆర్‌ను మరోసారి సీఎం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో చందు నాగేశ్వరరావు, వంటిపులి రమ, చింతల నాగేశ్వరరావు, వంటిపులి శ్రీను, ఎస్‌కె.నయీం, చింతల లింగయ్య, పుల్లయ్య, నరసింహ, వెంకన్న, తురక పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

నడిగూడెం : కోదాడ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మంగళవారం మండల వ్యాప్తంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నడిగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి

మునగాల : రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కోదాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్.పద్మావతి స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని మాధవరం, ఈదులవాగుతండా, నేలమర్రి, వెంకట్రాంపురం, తాడువాయి, విజయరాఘవపురం, సీతానగరం, రేపాల, నర్సింహులగూడెం గ్రామాల్లో ఆమె పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు ఆమెకు మంగళ హారతి ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పద్మావతి మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర ఏళ్లుగా బీఆర్‌ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ స్వార్థ రాజకీయాల కోసం కులాల మధ్య చిచ్చు రేపుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను పకడ్బందీగా అమలు చేసి అర్హులందరికీ అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వి.చందర్‌రావు మాట్లాడుతూ కోదాడలో మల్లయ్యయాదవ్ ఓటమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. మాధవరంలో ఎంపీపీ ఎలక బిందు మాట్లాడుతూ తనను, తన భర్తను అనేక విధాలుగా వేధించి చివరకు పార్టీ మారేలా చేశాడని, చివరకు ఎమ్మెల్యే ప్రవర్తన నచ్చక తిరిగి తాను సొంతగూటికి చేరానన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, మాతంగి బసవయ్య, గరిణె కోటేశ్వరరావు, గరిణె శ్రీధర్, ఈదుల కృష్ణయ్య, నల్లపాటి శ్రీ నివాస్, ఎలక నరేందర్‌రెడ్డి, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, కొప్పుల జైపాల్‌రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, రషీద్, గ్రామశాఖ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

జగన్నాథపురంలో బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురుమాధవరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నలమాద మల్సూర్, షేక్ గౌసల ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి, మాజీ ఎమ్మెల్యే చందర్‌రావుల సమక్షంలో కాంగెస్‌లో చేరారు. చేరిన వారిలో బొల్లం నాగరాజు, అంజి, నర్సింహారావు, రాజశేఖర్, నరేష్, వీరబాబు, నవీన్, నాగయ్య, పెద్ద మల్లయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, మల్లయ్య ఉన్నారు.

అరాచకాలు ఆగాలంటే కాంగ్రెస్ రావాలి

కోదాడ : కోదాడలో అరాచకాలు, అక్రమాలు ఆగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి గెలవాలని కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి నలమాద పద్మావతి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు కోరారు. మంగళవారం కోదాడ పెద్ద చెరువు మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కందరబోయిన వీరస్వామి, మాజీ కౌన్సిలర్ కందరబోయిన వేలాద్రిలు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కోదాడలోని వాసవీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పద్మావతి, చందర్‌రావు మాట్లాడుతూ గడిచిన ఐదు ఏళ్ల కాలంలో కోదాడ ఎమ్మెల్యే సాగించిన అరాచకాలను స్వయంగా చూసిన పట్టణ ప్రజలు మార్పు రావాలని బలంగా కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ఏర్నేని బాబు, మహబూబ్ జానీ, లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, అంబడికర్ర శ్రీను, కోటేశ్వరరావు, రమేష్, నిరంజన్ రెడ్డి, గురుస్వామి, సాయి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి బీఆర్‌ఎస్ నాయకులు

నడిగూడెం : మండలంలోని చాకిరాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం కోదాడలో కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ భిక్షమల్లు, నాయకులు శ్రీనివాస్, సూకపంగు వెంకటేశ్వర్లు, చిర్ర రమేష్, చెరుకుపల్లి బొందయ్యతో తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్, మాజీ సర్పంచ్ రాంపల్లి వెంకటేశ్వర్లు, శివ, నాగరాజు ఉన్నారు.



కోదాడ : పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి పద్మావతి, చందర్‌రావు



మునగాల : ఎన్నికల ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి, చందర్‌రావు



మునగాల : మాధవరంలో పద్మావతికి హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

మాలధారణతో మానసిక ప్రశాంతత



కోదాడరూరల్ : అన్నదానాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్

కోదాడరూరల్ : తొమ్మిదేళ్లుగా మాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి దాతగా వ్యవహరించి ప్రారంభించాడు. ఆయన మాట్లాడుతూ మాలధారణతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, సీతారాంసింగ్, గడ్డం సూర్యారెడ్డి, రంగా తదితరులు ఉన్నారు.

మాలధారులకు అన్నదానం

మునగాల : మండల కేంద్రం శివారులో గల శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి దేవాలయం ఆవరణలో మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 190 మంది అయ్యప్ప మాలధారులు హాజరైనట్లు ఆలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి తెలిపారు. అన్నదానానికి కోదాడ పట్టణానికి చెందిన పబ్బతి నరేష్ – రజిత, మండల కేంద్రానికి చెందిన అక్కినేపల్లి రవి –సోమలక్ష్మి దంపతులు సహకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు వల్లోజు వెంకన్న, కుందూరు పుల్లారెడ్డి, తంగెళ్ల సాంబ, బొబ్బిలి సంజీవరెడ్డి, కొమ్ము ఈదారావు, రచ్చా శ్రీనివాస్, గాయం శ్రీనివాసరెడ్డి, అక్కినేపల్లి శ్రీనివాస్, జల్లా రాంబాబు, జిల్లా పెద్ద వీరస్వామి పాల్గొన్నారు.

దాతల దాతృత్వంతో అన్నదానం

కోదాడఅర్బన్ : కోదాడలోని అయ్యప్ప దేవాలయంలో మాలధారులకు మంగళవారం పట్టణానికి చెందిన వంగవేటి లక్ష్మణరావు, గీతారాణి, విజయకృష్ణ, శ్వేత, అభిరామ్, రాధాకృష్ణ, శ్వేత, తూముల ప్రసాద్, లలిత, లక్ష్మమ్మ, సాయిమనోహర్, బాల గోపాలకృష్ణల దాతృత్వంతో అన్నదానం చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రేపాల ప్రసాదరావు, చల్లా రామ్మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వామి రామనాథం పాల్గొన్నారు.

ముగిసిన కోటమైసమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు



బోనాలు సమర్పిస్తున్న భక్తులు

నిడమనూరు : మండలంలోని తుమ్మడం కోటమైసమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఈనెల 19 నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం అమ్మవారికి బోనాలు సమర్పించారు. రాత్రి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ఆలకంరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ చౌటి ఆంజనేయులు, ఈఓ నవీన్, సిబ్బంది విశల్, రమణ, రాజు, యాదయ్య, శ్రీనివాస్, పద్మ, కోటయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ప్రశ్నించే తత్వం, పోరాడే శక్తి కమ్యూనిస్టులదే

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రశ్నించే తత్వం, పోరాడే శక్తి కమ్యూనిస్టులకే ఉందని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు టి.జ్యోతి అన్నారు. మంగళవారం మండలంలోని అమరవరంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మితో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నిలువెత్తు సాక్ష్యం మల్లు స్వరాజ్యం అని, ఆమె కోడలు మల్లు లక్ష్మి ఐద్వా రాష్ట్ర కార్యదర్శిగా, సీపీఎం రాష్ట్ర నాయకురాలిగా మహిళల సమస్యలపై అలుపులేని పోరాటం చేసిందన్నారు. సీపీఎం గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, పోషణబోయిన హుస్సేన్, పాండు, బ్రహ్మం, రజిత, నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం



చిలుకూరులో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్, సీపీఐ నాయకులు



కోదాడరూరల్ : అల్వాలపురంలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్, సీపీఐ నాయకులు

కోదాడరూరల్ : మండలంలోని అల్వాలపురంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మావతిరెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్, సీపీఐ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలతో పాటు ఇతర మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. పద్మావతిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బత్తినేని హనుమంతరావు, సామినేని నరేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం

చిలుకూరు : మండల వ్యాప్తంగా మంగళవారం కాంగ్రెస్, సీపీఐ పార్టీ నాయకులు కోదాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిని గెలిపించాలని కోరుతూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పిండ్రాతి హనుమంతరావు, కాంగ్రెస్, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యం తీసుకొస్తే మద్దతు ధర

అర్వపల్లి : రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని జాజిరెడ్డిగూడెం క్లస్టర్ విస్తరణాధికారిణి శోభారాణి చెప్పారు. మంగళవారం మండలంలోని జాజిరెడ్డిగూడెం, రామన్నగూడెం, కాసర్లపహాడ్, పర్సాయపల్లి, బొల్లంపల్లి తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా దాన్యంలో తేమ శాతాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ధాన్యంలో 17 శాతంలోపు తేమ ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బొడ్డు పద్మ, కోటేశ్వరి, సువర్ణ, అంకిరెడ్డి సుజాత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ బాక్స్‌ల సీలింగ్ ప్రక్రియ పూర్తి

భానుపురి : 80 ఏళ్లు పైబడిన వృద్ధులు, వికలాంగుల ఓటింగ్ కోసం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ బాక్స్‌ల సీలింగ్ ప్రక్రియ ముగిసింది. సూర్యాపేట పట్టణంలోని ఆర్వో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కె.వీరబ్రహ్మాచారి ఆధ్వర్యంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్ల సీలింగ్‌ను అధికారులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆర్వో వీరబ్రహ్మాచారి మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఈ నెల 23నుంచి 25వ తేదీ వరకు వృద్ధులు, వికలాంగులు ఇంటివద్దనే ఓటింగ్ ప్రక్రియ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో శ్యాంసుందర్‌రెడ్డి, అభ్యర్థులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిని శిక్షించాలని ఫిర్యాదు

అర్వపల్లి : ఆత్మకూరు మండలం గట్టికల్‌లో సూర్యాపేట బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జానయ్య ఎమ్మెల్యేగా విజయం సాధిస్తాడని జీర్ణించుకోలేకనే దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఎస్పీ మండల అధ్యక్షుడు చెర్కుపల్లి లక్ష్మణ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

బందోబస్తును పరిశీలించిన ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట క్రైం : ప్రజా ఆశీర్వాద సభలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్పీ రాహుల్ హెగ్డే మంగళవారం సభాస్థలి వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. విజయవాడ– హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. జిల్లా అదనపు ఎస్పీ మేకా నాగేశ్వరరావుతో పాటు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది 700 మంది బందోబస్తులో పాల్గొన్నారు.

24న కాంగ్రెస్ బహిరంగ సభ

తిరుమలగిరి : ఈ నెల 24న తిరుమలగిరిలో జరిగే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారని, సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్ కోరారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు భారీగా హాజరుకావాలని అన్నారు. ఈ సమావేశంలో పేరాల వీరేష్, జమ్మిలాల్, ఎస్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.